**ప్రజల మాట ప్రగతి బాట**

**దుబ్బాక నియోజకవర్గం**



# ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయం

**పెద్దగుండవెల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం**

దుబ్బాక, నవంబర్ 5: బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. బీఆర్‌ఎస్ ప్రచారానికి వచ్చిన గులాబీ శ్రేణులకు గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. పెద్దగుండవెల్లిలో బీఆర్‌ఎస్‌కే సంపూర్ణ మద్దతు అని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తామన్నారు. ప్రచారం విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు రామక్క పాటపై నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈ ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నందున భారీ మెజార్టీ అందించాలని కోరారు. దుండగుడి కత్తిదాడిలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించడం సంతోషకరమన్నారు. నిస్వార్థ నాయకుడైన ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని దుబ్బాక సత్తాను చాటుకుందామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేసుకుందామని ప్రజలను కోరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మరోసారి కేసీఆర్ సర్కారును ఆశీర్వాదించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని సూచించారు. దుబ్బాక అభివృద్ధి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఉప ఎన్నికల్లో మాయమాటలతో మోసగించిన రఘునందన్‌కు ఈ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి, బీఆర్‌ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, నారాగౌడ్,తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, కొంగరి రాజయ్య, నారాగౌడ్, హైమాద్ పాల్గొన్నారు.



పెద్దగుండవెల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్‌కు మాల సంఘం మద్దతు



హబ్షీపూర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ వార్డు సభ్యులు

దుబ్బాక, నవంబర్ 5: పేదల సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ సర్కారుకు, బీఆర్‌ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు అని హబ్షీపూర్ మాల సంఘం నాయకులు తెలిపారు. వారితోపాటు బీజేపీకి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం దుబ్బాక మండలం హబ్షీపూర్‌లో బీఆర్‌ఎస్ మండల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి సమక్షంలో బీజేపీకి చెందిన గ్రామ వార్డు సభ్యులు బిట్ల చంద్రం, బోలగం పద్మ, జోగు రత్నం, ఎల్పుల రేణుక బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరితో పాటు గ్రామానికి చెందిన మాల సంఘం నాయకులు భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా.. గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బుల రాజలింగంగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు కొత్త కిషన్‌రెడ్డి, కోమటిరెడ్డి రజినీకాంత్‌రెడ్డి, తుమ్మ శేఖర్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు బాలేముల రాజు, మాల సంఘం నాయ కులు నర్సింహులు, రాజు, పరశురాములు, యాదగిరి ఉన్నారు.

## జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

దుబ్బాక టౌన్, నవంబర్ 5: బీఆర్‌ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం దుబ్బాక పట్టణంతోపాటు ధర్మాజీపేట వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి, మున్సిపల్ శాఖ ఎన్నికల ఇన్‌చార్జి గుండు భూపేశ్, పట్టణ శాఖ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ, కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత, పులిగారి కల్పన ఎల్లం, పల్లె మీనారామస్వామిగౌడ్, బట్టు యాదమ్మ ఎల్లం, స్వామి, బాలకృష్ణ, కనకయ్య, సీనియర్ నాయకులు వడ్లకొండ శ్రీధర్, భూంరెడ్డి, బట్టు ఎల్లం, బండి రాజు, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే దుబ్బాక అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రచారంలో నాయకులు ఆకుల దేవేందర్, రాజిరెడ్డి, భూపాల్, చంద్రమౌళి, తుమ్మ శంకర్, పడాల నరేశ్, తునికి సురేశ్, శ్రీనివాస్, కొట్టె ఇందిర, విష్ణు ఉన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ గన్నె వనిత

## ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు



వీరారెడ్డిపల్లిలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 5: దుబ్బాకలో గులాబీ జెండాను ఎగరవేసి ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాలని బీఆర్‌ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ అన్నారు. బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని అల్మాజీపూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, మాధన్నపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేశాడన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రతి పక్ష పార్టీలకు దిమ్మ తిరిగేలా తీర్పు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంజూలానర్సింహారెడ్డి, కంచం యాదగిరి, పన్యాల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలమల్లేశం గౌడ్, లింగాల వెంకట్‌రెడ్డి, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకటే..

మిరుదొడ్డి, నవంబర్ 5: వారెంట్ లేని ఆరు గ్యారెంటీలతో వచ్చే కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలకు కటిక చీకటే గతే అవుతుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఆదివారం మండల కేంద్రమైన మిరుదొడ్డితోపాటు కాసులాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగమైన రాములు, ఎంపీటీసీ సుతారి నర్సింహులు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు గొట్టం బైరయ్య, దార స్వామి, బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు సూకురి లింగం, సిద్ధి భూపతి గౌడ్, గొల్ల రాములు, కాస కిష్టయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ధర్మారం బాబు, పరశురాములు గౌడ్, మద్దెల కుమార్, నరేందర్ రెడ్డి, ఎల్మల స్వామి, గొట్టం రాధాకృష్ణ, రమేశ్, సాయికుమార్, ర్యాకం కిష్టయ్య ఉన్నారు.



మిరుదొడ్డిలో బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

## దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే..



తిర్మాలాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

రాయపోల్, నవంబర్ 5: దుబ్బాకలో బీఆర్‌ఎస్ ప్రభంజనం ఖాయమని, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమని బీఆర్‌ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, ఉమ్మడి మండల సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు రహిమొద్దీన్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలంలోని తిర్మాలాపూర్, మహ్మద్‌షాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో జరిగిందన్నారు. ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తున్నదన్నారు. బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇతర పార్టీల నుంచి నేతలు, ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. వచ్చేది మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉమ్మడి మండల వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సర్వుగారి యాదవరెడ్డి, ఎంపీటీపీ తిరుపతి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



ఎల్కల్ గ్రామంలో ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాయపోల్, నవంబర్ 5: గులాబీ జెండా నీడలోనే రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పేదలకు అందుతున్నాయని రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి, ములుగు జడ్పీటీసీ అర్జున్‌గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సహకరంతో దుబ్బాక అభివృద్ధిలో దుసుకెళ్తుందన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మున్నరెడ్డి, ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య, సర్పంచ్ శ్యామలాకుమార్, ఉప సర్పంచ్ స్వామి, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తిగుళ్ల స్వామి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశంస్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, నాయకులు రామాగౌడ్, సత్యం, ఇప్ప దయాకర్, నవీన్‌గౌడ్, సోషల్ మీడియా ఆర్గనైజర్ ఇప్ప ప్రభాకర్, గణేశ్, రాజారాం, మధు పాల్గొన్నారు.